

డోజర్‌తో కందకాన్ని పూడ్చివేస్తున్న సిబ్బంది

# కందకం పూడ్చివేత ..

'నమస్తే' కథనానికి స్పందన

హుజూరాబాద్ టౌన్, జూన్ 19 : రెండు రోజుల క్రితం 'మా దారెటు'..? అనే శీర్షిక 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితం కాగా, అధికారులు స్పందించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోకు ఆనుకొని ఉన్న రోడ్డు వెంట రాకపోకలు జరుపొద్దంటూ ఆర్టీసీ అధికారులు కందకాన్ని తవ్వించారు. దీంతో స్థానికుల ఇబ్బందులను 'నమస్తే' కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాగా, గురువారం రోడ్డు పునరుద్ధరణ పనులు జరిపించారు. దీంతో యథావిధిగా రాకపోకలు సాగుతుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్నికల ముందే రైతుకు భరోసానా?

కలెక్టరేట్, జూన్ 19 : కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల ముందు మాత్రమే రైతు భరోసా గుర్తుకువస్తుందని అనంతరం పట్టించుకునే నాథుడే లేడని, తెలంగాణ రైతుల సమన్వయ సమితి జిల్లా శాఖ కన్వీనర్ మేచినేని కిషన్ రావు విమర్శించారు. గురువారం నగరంలోని రాంనగర్‌లోని ఆ సంఘం జిల్లా శాఖ కార్యాలయంలో జిల్లా నూతన కార్యవర్గ నియామక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం నాట్లు వేసే సందర్భంలో రైతు బంధును ఖాతాల్లో జమచేస్తే, ప్రస్తుత ప్రభుత్వం ఓట్లు వేయించుకునే సమయంలో మాత్రమే రైతు భరోసా విడుదల చేస్తుందని ఎద్దేవా చేశారు. గత రెండు సీజన్ల నుంచి పెట్టుబడి సాయం కోసం రైతులు నానా అగచాట్లు పడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని మండిపడ్డారు. వేల మంది రైతులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతుల్లో వస్తున్న వ్యతిరేకతను గమనించి కేవలం నాలుగెకరాల్లోపు రైతులకు మాత్రమే యాసంగి భరోసా విడుదల చేసి, చేతులు దులుపుకుందని దుయ్యబట్టారు. పదెకరాల్లోపు రైతుల ఖాతాల్లో భరోసా నిధులు జమచేస్తామని ప్రకటించి, నిధుల లేమి పేరుతో ఎగ్గొట్టడం సిగ్గుచేటన్నారు. అంతకుముందు సమన్వయ సమితి జిల్లా శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జక్కరాజు రామారావు, ఉపాధ్యక్షుడిగా చింతకింది మల్లేశం, వెంకటేశ్వరరెడ్డి, ప్రధానకార్యదర్శిగా లక్ష్మీరాజం, కోశాధికారిగా కొంకటి రవీందర్, కార్యవర్గ సభ్యులుగా బండమీది ఆంజనేయులు, రమణయ్య, ఉప్పు రాములు, లక్ష్మణ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పేదల కోసం పోరాటం చేస్తున్న తమపై తప్పుడు ఆరోపణలు



మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ ప్రకాశ్

**మాజీ సర్పంచ్ ప్రకాశ్**

కార్పొరేషన్, జూన్ 19 : రేకుర్తిలోని దళితులు, పేదల కోసం తాము ఏండ్ల తరబడి చట్టపరంగా పోరాటం చేస్తున్నామని, కాని, తప్పుడు ఆరోపణలు చేస్తూ తమపై కొందరు వ్యక్తులు తప్పుడు కేసులు పెడుతున్నారని రేకుర్తి మాజీ సర్పంచ్ నందెల్లి ప్రకాశ్ ఆరోపించారు. గురువారం స్థానిక 37వ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేకుర్తిలో సర్వే నంబర్ ఒకటి నుంచి 2003 వరకు సర్వే నంబర్లు ఉన్నాయని, 224 నుంచి 230 వరకు కొత్త సర్వే నంబర్లు సృష్టించి నందినల స్థలాన్ని షేక్ ఖాన్ ఫ్యామిలీ ఆక్రమించిందని ఆరోపించారు. ప్రస్తుతం 231, 232, 233 సర్వే నంబర్ల మీద గ్రామస్తులు అయిన దళితులు కల్టివేట్ చేసుకొని రెవెన్యూ వలన సంప్రదించి సర్వే చేయించుకొని కొత్త నంబర్లు వేయించుకొని నదినాలకు కొత్త నంబర్లతో రెవెన్యూ ద్వారా తీసుకున్నారని ఆరోపించారు. 231, 232, 233 సర్వే నంబర్లపై 2018 ఆగస్టు 20న కరీంనగర్ ఆర్డీవో రేకుర్తి గ్రామానికి చెందిన దళితులైన అస్తపురం తిరుపతి, అస్తపురం సాయిలు, అస్తపురం మల్లేశంకు అనుకూలంగా ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. కాని, షేక్‌ఖాన్‌కు చెందిన కొంత మంది తప్పుడు పత్రాలతో 4,500 ఏకరాలను ఆక్రమించారని ఆరోపించారు. 1997లో అప్పటి కలెక్టర్ మీనా కూడా 4500 ఎకరాలు షేక్‌ఖాన్ ఫ్యామిలీ ఆక్రమించినట్టు నిరూపించి 513 పేజీల ఫైల్ తయారు చేసినారని తెలిపారు. 2001 నుంచి బాధితుల తరుపున తాము పోరాటం చేస్తున్నామని, 2003లో అప్పటి కలెక్టర్ సుమిత్రా డావ్రా బాధితులకు అనుకూలంగా ఇచ్చారని, అయితే వారిపై కూడా హైకోర్టులో కేసు వేశారని పేర్కొన్నారు. 2022లో హైకోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. ఇప్పుడు కొంత మంది అక్కడ ఉండే వారి మధ్యనే గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. హిందువుల కోసం పోరాటం చేస్తానని చెప్పుకునే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఈ విషయంలో దృష్టి పెట్టి దళితులకు న్యాయం చేయాలని కోరారు. అక్రమంగా భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదే విషయంలో రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులకు కూడా విన్నవిస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో పూర్తిస్థాయిలో విచారణ చేసి, దళితులకు న్యాయం చేయాలని విన్నవించారు. ఈ సమావేశంలో స్థానిక నాయకులు హరికృష్ణ, రాచకొండ నరేశ్, అస్తపురం నరసయ్య, పొన్నాల తిరుపతి, శనిగరం సతీష్, ప్రశాంత్, అబ్దుల్లా, మహేశ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ

చిగురుమామిడి, జూన్ 19 : మండలంలోని గాగిరెడ్డిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో కరీంనగర్‌కు చెందిన ఆనంద్ స్వీట్ హౌస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రూ. 10వేల విలువగల లాంగ్ నోట్ బుక్స్, తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం ప్రాజెక్టు వర్క్ బుక్స్ అందించారని హెచ్‌ఎం కోల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గురువారం బుక్స్ పంపిణీ చేశారు. విద్యార్థుల కోసం ఆనంద్ స్వీట్ హౌస్ కరీంనగర్ బుక్స్ అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహ స్వామి, అనురాధ, అనిత కుమారి, ప్రేమలత, రవీందర్ అంగన్‌వాడీ టీచర్ పద్మ పాల్గొన్నారు.

## మానేర్ రివర్ ఫ్రంట్ అక్రమాలపై సీఎంకు ఫిర్యాదు

తెలంగాణచౌక్, జూన్ 19 : మానేర్ రివర్ ఫ్రంట్ పనుల్లో అక్రమాలు జరిగాయని వాటిపై విజిలెన్స్ విచారణ జరిపించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, బుధవారం సీఎం రేవంత్ రెడ్డి కలిసి ఫిర్యాదు చేశారు. రూ. 500 కోట్లతో చేపట్టిన నిర్మాణ పనుల్లో నాణ్య ప్రామాణాలు పాటించలేదని, ఫ్రంట్ పరిధిలో నిర్మించిన చెక్ డ్యామ్‌లు వర్షకాలంలో కురిసిన వర్షానికి కొట్టుకపోయాని, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన సదరు కాంట్రాక్టర్ మీద విచారణ జరపించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. తమ ఫిర్యాదు మీద సీఎం సానుకూలంగా స్పందించినట్లు చాడ వెంకటరెడ్డి తెలిపారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చొప్పదండి, జూన్ 19 : సమగ్ర ఆరోగ్య ప్రచారం శిబిరాలను సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా అదనపు వైద్యాధికారి సుధారాజేంద్ర సూచించారు. గురువారం మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో గుమ్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మొబైల్ ఐసీటీసీ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిబిరాన్ని సుధారాజేంద్ర సందర్శించారు. ఐహెచ్ శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు చేసి, మందులను అందజేస్తున్నామని తెలిపారు.

## 24న జూనియర్ ఫుట్ బాల్ జట్టు ఎంపిక పోటీలు

కొత్తపల్లి, జూన్ 19: ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఫుట్ బాల్ జట్టు ఎంపికకు అర్హులైన ఈ నెల 24న పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫుట్ బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డబ్ల్యూ గణపతి జైంట్ సెక్రటరీ బండి ప్రవీణ్ అసోసియేషన్ సభ్యులు హరీశ్, అనూష్ తెలిపారు. అంతర్గాం మండలం టీటీ ఎస్ మైదానంలో జరిగే ఎంపిక పోటీలకు క్రీడాకారులు, ఆధార్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, 4 పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, ఫుట్‌బాల్ కిట్‌లో హాజరు కావాలని సూచించారు. ఎంపిక చేసే ఉమ్మడి జిల్లా జట్టు ఈ నెల 28 నుంచి నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నంబర్ 9908839896, 9550903088ను సంప్రదించాలని సూచించారు.

## అడిషనల్ కలెక్టర్‌కు శుభాకంక్షలు తెలిపిన టీజీవో నాయకులు

కొత్తపల్లి, జూన్ 19 : నూతనంగా కరీంనగర్ అడిషనల్ కలెక్టర్‌గా(లోకల్ బాడీస్) ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన అశ్విని తనాజీ వాకడేను గురువారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మడిపెల్లి కాళీచరణ్, డా. అరవింద్‌రెడ్డి, కోశాధికారి నాగరాజు, సంయుక్త కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యసేవలు అందించాలి

- సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలి
- డీఎంహెచ్‌వో వెంకటరమణ



రిజిస్టర్లను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో వెంకటరమణ

కొత్తపల్లి, జూన్ 19 : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ గురువారం కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఔట్ పేషెంట్ రిజిస్టర్, ఇతర రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, ఎన్‌సీడీ క్లినిక్‌లో రోగులకు ఇస్తున్న మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మొదటి కాన్పులను సిజేరియన్ చేయించుకోవడంతో కలిగే సమస్యలను వివరించి, సాధారణ డెలివరీలను పెంచేందుకు సిబ్బంది కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం బీఎఎంఎస్ డాక్టర్లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఆరోగ్య కార్యకలాపాలపై ఫీల్డ్ ట్రైనింగ్‌లో భా గంగా అన్ని జాతీయ ఆరోగ్య ప్రోగ్రాంలపై శిక్షణను ఇచ్చారు. డాక్టర్ సన జవేరియా, కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నజియా పాల్గొన్నారు.

# టీబీ నివారణలో భాగస్వాములవ్వాలి

**జిల్లా క్షయ నివారణ అధికారి రవీందర్ రెడ్డి**



మాట్లాడుతున్న జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి

కరీంనగర్ రూరల్, జూన్ 19 : టీబీ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని జిల్లా క్షయ నివారణ అధికారి రవీందర్‌రెడ్డి సూచించారు. గురువారం కరీంనగర్ మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు.. క్షయ నివారణ విభాగం, టీబీ అలర్ట్ ఇండియా-ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ వారి సహకరంతో చామనపల్లి ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి ఆధ్వర్యంలో టీబీ చాంపియన్స్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా క్షయ నివారణ అధికారి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం క్షయ వ్యాధికి ఉచితం వైద్యం అందిస్తుందని, లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ చేయకుండా వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో చామనపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి మనోహర్, టీబీహెచ్‌వీ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, టీబీ అలెర్ట్ ఇండియా సిబ్బంది వనిత, శ్రీను, రాజేందర్, అనిల్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా క్షేత్రంలో ఎదుర్కోలేకనే విమర్శలు



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి

వీణవంక, జూన్ 19 : ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేకనే కొందరు పనిగట్టుకొని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై విమర్శలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ యువ నాయకులు నాగిడి మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నివాస ఆవరణలో మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై వ్యక్తి దూషణలు, నిరాధారమైన విమర్శలు, ఆరోపణలు చేయడమే కొంతమంది అధికార కాంగ్రెస్ నాయకులకు మిగిలిన ఆఖరి ఆయుధంగా కనిపిస్తోందన్నారు. ప్రజల విశ్వాసంతో గెలిచిన నాయకుడు కౌశిక్‌రెడ్డి అని, తాతల. తండ్రుల పేర్లు చెప్పుకొని రాజకీయాల్లోకి రాలేదని హుజూరాబాద్ ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ ఎమ్మెల్యే అయ్యారని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ కౌశిక్‌రెడ్డిలో ఉన్న నాయకత్వాన్ని గుర్తించి ఎమ్మెల్సీగా, విప్‌గా అవకాశం ఇచ్చారని, హుజూరాబాద్‌లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలకు మీ నాయకత్వం మీద నమ్మకం లేని పరిస్థితిలో ఉన్నారని, ఒక వార్డు మెంబర్‌గా గెలవలేని వారు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుతున్నారని ఎద్దేశా చేశారు. కౌశిక్‌రెడ్డిపై కేసులు పెట్టడం కొత్తేమికాదని, హుజూరాబాద్ ప్రజల పక్షాన ఆయన పోరా టం ఆగదని, ఇప్పటికైనా బీఆర్‌ఎస్ కార్యకర్తలను, నాయకులను ఇబ్బందులకు గురిచేయడం మానుకొని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ యూత్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, చరణ్, భార్గవ్, రాకేశ్, శ్రీకాంత్, రఘువరన్, నాగరాజు, క్రాంతి, రాహుల్, రాజశేఖర్, వినయ్, రాజిరెడ్డి,దిలీప్, మహేశ్, సురేశ్ పాల్గొన్నారు.

## గద్దర్ అవార్డు జిల్లా వాసులకు అంకితం

- అవార్డు గ్రహీత పొన్నం రవిచంద్ర
- అయ్యప్ప ఆలయానికి రూ. లక్ష విరాళం
- ఘనంగా సత్కరించిన అభిమానులు



చెక్కు అందజేస్తున్న పొన్నం రవిచంద్ర

కమాన్‌చౌరస్తా, జూన్ 19 : 'నాకు మొదట వరించిన నంది అవార్డు నా తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్‌కు అంకితం ఇచ్చానని, ఇప్పుడు వచ్చిన గద్దర్ అవార్డును ఉమ్మడి జిల్లావాసులకు అంకితం ఇస్తున్నాని' కవి, సినీ విమ ర్శకుడు కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో గురువారం పొన్నం రవన్న మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ సంర్భంగా ఆయన గద్దర్ అవార్డుతో కార్యక్రమానికి హాజరైన మాట్లాడారు. తనకు వచ్చిన గద్దర్ అవార్డు ఉమ్మడి జిల్లా వాసులకు, జిల్లా కళాకారులకు వచ్చినట్లు తాను భావిస్తున్నట్లు చెప్పారు. తనకు అవార్డు ద్వారా వచ్చిన రూ. 5 లక్షలను జిల్లా అభివృద్ధికే వినియోగిస్తానన్నారు. ఇందులో భాగంగా, జిల్లా కేంద్రంలోని భగత్‌నగర్‌లోని హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయ అభివృద్ధికోసం కేటాయి స్తున్నట్లు చెప్పారు. అనంతరం రూ. లక్ష చెక్కును ఆలయ చైర్మన్ యాగండ్ల అనిల్‌కుమార్ గౌడ్, డైరెక్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా బహుభాషా వేత్త నలిమెల భాస్కర్ మాట్లాడుతూ, రవిచంద్ర నిబద్ధతతో, పరిశీలనాత్మకంగా పని చేయడంతోనే గద్దర్ అవార్డును సాధించగలిగారన్నారు. మరో కవి కం దుకూరి అంజయ్య మాట్లాడుతూ, చిన్నతనంలో వ్యవసాయం చేసిన రవి చంద్ర ఇపుడు అక్షర సేద్యం చేస్తున్నాడన్నారు. ఆదర్శ గ్రూప్ ఎండీ సత్యనారాయణ, అన్నవరం దేవేందర్, నగునూరి శేఖర్, ఆకారపు భాస్కర్ రెడ్డి, ఎం రాజేందర్, వైద్యుల అంజన్ కుమార్, ప్రణీత్ రావు, సయ్యద్ ముజాఫర్, శ్రీనివాస్ గౌడ్, పడాల స్వామి గౌడ్, జక్కుల మల్లేశం, శ్రీమతి గందె కల్పన, గంటా కల్యాణి, చక్రధర్ రావు, కొండలరావు, కృపాదానం, మాడిశెట్టి గోపాల్, అనంతాచార్య, కాసు మహేందర్, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## సీపీని కలిసిన అడిషనల్ కలెక్టర్

విద్యానగర్, జూన్ 19 : కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అశ్విని తానాజీ వాకడె గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## ఘనంగా శ్రీ పద్మావతి అమ్మ వారికి సారె సమర్పణ



పట్టువస్త్రాలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

విద్యానగర్, జూన్ 19 : కరీంనగర్ పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గడ్డం శ్రీరాములు ఆధ్వర్యంలో గురువారం శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత వేంకటేశ్వర స్వామి వారి పంచమ బ్రహ్మోత్సవాల సందర్భంగా పద్మశాలీ ఆడబిడ్డ పద్మావతి అమ్మవారికి పుట్టింటి కానుకగా పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, సారె పద్మశాలీ సమాజం పక్షాన సమర్పించారు. పద్మశాలీ కులబంధువులందరూ కుటుంబ సమేతంగా శోభాయాత్రగా వచ్చి అమ్మ వారికి సారె సమర్పించారు. దేవాలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ముఖ్య అతిథులు కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కుందారపు మహేశ్వర్, జిల్లా స్త్రీ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సరస్వతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలీ సంఘం గౌరవాధ్యక్షుడు వాసాల రమేశ్, కరీంనగర్ జిల్లా పద్మశాలీ అధ్యక్షుడు మెతుకు సత్యం, పీవోపీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మల్లికార్జున్, జిల్లా ట్రస్టు ఉపాధ్యక్షుడు మోర రాజేశం, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు గుడిమల్ల శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, పట్టణ పద్మశాలీ సంఘం ప్రధాన కార్యదర్శి వంగర ఆంజనేయులు, కోశాధికారి గజవెల్లి కనకయ్య, ఉపాధ్యక్షుడు తేల్ల చంద్రశేఖర్, ఎలిగేటి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి వెంగల్ దాస్ తిరుపతి, కస్తూరి వాసుదేవ్, ఉషకోయిల సుజాత, నల్ల శ్రీధర్, మాసం సుధాకర్, రవీందర్, సందీప్ ఉన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, జూన్ 19: విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున కరీంనగర్ రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కరీంనగర్ రూరల్ ఏడీఈ రఘు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు చెర్ల బూత్కూర్, తిరుమల ఇండస్ట్రీస్, ఆయిల్ మిల్ ఇండస్ట్రీ, అశ్విని రైస్ మిల్, ముగ్దుంపూర్, డెక్కన్ క్రానికల్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులో ఫిర్యాదుల వెల్లువ

హుజూరాబాద్ టౌన్, జూన్ 19 : పట్టణంలోని కేసీ క్యాంపులో గల రైతువేదికలో గురువారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ కే కనకయ్య మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో 521 దరఖాస్తులు అందాయని తెలిపారు. భూ సమస్యల ఫిర్యాదులపై విచారణ జరిపి పరిష్కరిస్తామన్నారు. ఆర్ఐ శేఖర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తిరుపతి

కమాన్‌చౌరస్తా, జూన్ 19 : జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ గుర్తింపు ఉన్న పాఠశాలలను ప్రకటించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యూఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి పేర్కొన్నారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా కమిటీ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు అల్లెపు అభిలాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సంస్థల ఆగడాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, విద్యాధికారులు విఫలమయ్యారన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి సంద గణేష్, మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు విద్యాసంస్థలు అనుమతులు లేకుండా నడుపుతున్నాయని ఎన్నిసార్లు విద్యా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కళ్యాణ్, సతీష్, రాజు పాల్గొన్నారు.

## 21న యోగా డే వేడుకలు

కొత్తపల్లి, జూన్ 19 : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21న వేడకలను నిర్వహించడంతో పాటు జాతీయ యోగా క్రీడాకారులకు సన్మానం చేయనున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వీ శ్రీనివాస్‌గౌడ్, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సర్దార్ రవీందర్‌సింగ్, నాగిరెడ్డి సిద్ధారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాంతీయ క్రీడా పాఠశాలలో యోగా డే వేడుకలు జరుగుతాయన్నారు. క్రీడా సంఘాల బాధ్యులు, పీఈటీలు, పీడీలు, క్రీడాకారులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

## నర్సరీ పరిశీలన

కరీంనగర్ రూరల్: జూన్ 19: ఫకీర్‌పేట గ్రామంలోని పంచాయతీలోని నర్సరీ ని జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ పరిశీలించారు. గురువారం కరీంనగర్ మండలంలోని ఫకీర్‌పేటకు విజిట్ చేసిన గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామంలోని నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్డు, శానిటేషన్‌ను పరిశీలించారు. మండల పంచాయతీ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దేవిక తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోసమే రైతు భరోసా

గంగాధర, జూన్ 19 : స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ప్రభుత్వం రైతు భరోసా డ్రామాకు తెరలేపిందని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామాల్లో సర్పంచులు లేక అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. అభివృద్ధిపై జవాబు చెప్పేవారు లేరన్నారు. యేడాదిన్నర కాలంలో కాంగ్రెస్ సర్కారు ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే చిత్తుగా ఓడిపోతామన్న భయంలో రైతు భరోసా పేరిట నాటకాలాడుతోందన్నారు. ముఖ్యమంత్రికి రైతులపై ప్రేమ ఉంటే గత యాసంగి సీజన్‌లో ఎగ్గొట్టిన రైతు భరోసాను కూడా రైతుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు.

## జాగ్రత్తలు తీసుకోవాలి

శంకరపట్నం, జూన్ 19 : డయేరియా సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డయేరియా సోకకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. చేతుల శుభ్రత, తాగునీరు, ఓఆర్ఎస్ ద్రావణం ద్వారా డయేరియా నుంచి దూరంగా ఉండవచ్చని వైద్యాధికారి తెలిపారు. ప్రత్యేక కార్యక్రమం కింద జూలై 31 వరకు 5 ఏండ్లలోపు చిన్నారులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఎంపీడీవో, క్రిష్ణ ప్రసాద్, ఎంపీవో ప్రభాకర్, సీహెచ్‌వో భాస్కర్, ప్రిన్సిపాల్ సరిత, కేజీబీవీ ఎస్‌వో మాధవి, సూపర్‌వైజర్స్ సరోజినీదేవి, సరోజన, సిబ్బంది పాల్గొన్నారు.

## 'విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి'

తెలంగాణచౌక్, జూన్ 19 : ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కాద్యాసి ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని ఆ సంఘ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యా హక్కు చట్ట ప్రకారం.. ప్రైవేట్ విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లను కేటాయించాలని కాని, ప్రైవేట్ విద్యా సంస్థలు పేద విద్యార్థులకు సీట్లు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నామని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల పిల్లలకు ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లో అనాథలకు, దివ్యాం గులకు 5 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 4, బీసీ, మైనార్టీలకు 6 శాతం సీట్లను కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి సీట్లను కేటాయింపును అమలు చేయాలన్నారు. అలాగే ఇష్టనుసారంగా వసూల్ చేస్తున్న ఫీజులను నియంత్రించాలన్నారు. విద్యా హక్కుల చట్టాన్ని అమలు చేయకుంటే కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టాడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. నాయకులు సాయిలు, నారాయణ, గణేశ్, జంపన్న, రవి, పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభం

కరీంనగర్ రూరల్ , జూన్ 19 : మండలంలోని దుర్శేడ్ గ్రామంలోని స్టేజీ వద్ద డ్రైనేజీ నిర్మాణ పనులను సుడా చైర్మన్ కొమట్టి రెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. గురువారం కరీంనగర్ మండలంలోని దుర్శేడ్ గ్రామంలో శాతావాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టి అధ్వర్యంలో రూ. 20 లక్షలతో దుర్శేడ్‌లో డ్రైనేజీ పనులను సుడా చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, హరీశ్ గౌడ్, తిరుపతి, సంపత్‌రావు, జువ్వాడి మారుతిరావు, గాజుల అంజయ్య, బాషవేణి మల్లేశం, కాశిపాక రాకేశ్, బెజ్జంకి శేఖర్ పాల్గొన్నారు.

## కమిషనర్‌కు ఫిర్యాదు..

కరీంనగర్ రూరల్, జూన్ 19 : బొమ్మకల్ పంచాయతీ భవనాన్ని 4వ వార్డు ఆఫీస్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కి గ్రామ నాయకులు తోట కిరణ్, వరాల శ్రీనివాస్, గదె శ్రీనివాస్ గురువారం ఫిర్యాదు చేశారు. బొమ్మకల్ వార్డులోని బిల్డింగ్‌ను 4వ వార్డు ఆఫీస్‌గా ఏర్పాటు చేసి, ప్రస్తుత కార్యక్రమాలను వాడుకోవడమే కాకుండా, వార్డు ఆఫీస్‌గా ఏర్పాటు చేయాలని కోరారు.

## నేత్రదానం

శంకరపట్నం, జూన్ 19 : మండలంలోని తాడికల్ గ్రామానికి చెందిన వొడ్నాల సత్యమ్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆ సమయంలో ఆమె కుటుంబ సభ్యులు సమాజ హితం కోసం అసాధారణ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా సత్యమ్మ అక్క కూతురు అయిన సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు అయిన వెల్డి కవిత దుఃఖ సమయంలోనే కుటుంబ సభ్యులతో మాట్లాడి నేత్రదానం చేసి, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. ఈ స్ఫూర్తితో సత్యమ్మ కొడుకులు, కోడల్లు ఒడ్నాల చంద్రమౌళి-విమల, సత్తయ్య-వనమాల, నరసింహస్వామి-రమ, జగన్నాథం-అరుణ, వెంకటేష్-కరుణ, మురళి-లత, కూతురు కౌసల్య పెద్ద మనసుతో నిర్ణయం తీసుకుని ఆదర్శంగా నిలిచారు. ఇక్కడ సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, జాతీయ కార్యదర్శి లింగమూర్తి, గౌరవాధ్యక్షుడు రామక్రిష్ణారెడ్డి, సలహాదారు నూక రమేశ్, జాతీయ ప్రచార కార్యదర్శి వాసు, తాడికల్ పద్మశాలీ సంఘం నాయకులు ఉన్నారు.

## విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ

ఇల్లందకుంట , జూన్ 19: మండల కేద్రంలోని జడ్పీహెచ్ ఎస్‌లో పది, 9వ తరగతి విద్యార్థులు 90 మందికి హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిక్షనరీలకు పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపకుడు జగదీశ్వర్, ఎంఈవో రాములు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

వీణవంక, జూన్ 19 : మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో ఆరెపెల్లి అనూష (26) పురుగుల మందు తాగగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన అనూషను ఘన్‌పూర్ మండలం అప్పయ్యపల్లికి చెందిన ఆరెపెల్లి అనిల్‌కుమార్‌కు ఇచ్చి మూడేళ్ల క్రితం వివాహం చేశారు. అనూష కొంతకాలంగా హిమ్మత్‌నగర్ గ్రామంలోని తల్లిగారింట్లో ఉంటోంది. భర్త అనిల్‌కుమార్‌తో అత్తారింటికి వెళ్లాలని తల్లిదండ్రులు మందలించగా, మనస్తాపం చెంది ఈ నెల 15న ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందుతాగింది. చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు, మెరుగైన వైద్యం కోసం కేఎంసీకి తరలించారు. కాకతీయ మల్టీస్పెషాలిటీ దవాఖానలో చికిత్స పొందుతూ ఈ నెల 17న మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి చిలువేరు నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి పేర్కొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన జిల్లా అధికారులు

కలెక్టరేట్, జూన్ 19 : జిల్లాలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేను జిల్లా అధికారులు, తహసీల్దార్లు , రెవెన్యూ సిబ్బంది కలెక్టరేట్ సిబ్బంది గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ సీఈవో శ్రీనివాస్, డీఆర్‌డీవో శ్రీధర్, డీ డబ్ల్యూవో సరస్వతి, డీవైఎస్‌వో శ్రీనివాస్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాశ్, మైనార్టీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.